RNI-TELTEL/2017/72695

24 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్ ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :201 వెల:3 రూ/- www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ముష్టి రూ. 371 కోట్ల కోసం చంద్రబాబు దిగజారుతారా?

### జగన్ పై నిప్పులు చెరిగిన మోత్కుపల్లి

- సీఎం అయిన తెల్లారే జగన్ మైకంలోకి వెళ్లాడని మోత్కుపల్లి విమర్శ
- తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి అని మండిపాటు
- రాజధాని లేని రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని ఎద్దేవా
- చంద్రబాబు గురించి మాట్లాడేందుకు నీకు సిగ్గుందా అంటూ ఫైర్
- చంద్రబాబు క్రిమినల్ కాదు అని వ్యాఖ్య



ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై తెలంగాణ సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు విరుచుకుపడ్డారు. ఈరోజు ఆయన హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ లో ఎన్టీఆర్ కు నివాళి అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ నిప్పులు చెరిగారు. “2018 ఎన్నికల సమయంలో ఇదే ఘాట్ నుంచి నేను మాట్లాడుతూ జగన్ గెలవాలని చెప్పాను. నా పిలుపుతో దళిత వర్గాలు, పేద వర్గాలన్నీ ఏకమై జగన్ ను గెలిపించాయి. అధికారంలోకి వచ్చిన తెల్లారే జగన్ మైకంలోకి వెళ్లాడు.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ గెలుపు ప్రజలకు తక్షణ అవసరం

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న టీపీసీసీ చీఫ్
- త్వరలో ముఖ్య నాయకులు పార్టీలో చేరుతారని ధీమా
- కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల్లో 86 మంది పక్క పార్టీలకు చెందినవారేనని విమర్శ



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముమ్ముందు కాంగ్రెస్ పార్టీలో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఇతర పార్టీలకు చెందిన కొంతమంది ముఖ్య నాయకులు త్వరలో పార్టీలో చేరి కాంగ్రెస్ గెలుపు కోసం పని చేస్తారన్నారు. సోనియా గాంధీ ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు సభ కోసం మైదానం ఇవ్వకపోయినా, హోటళ్లు ఇవ్వకపోయినా విజయభేరి సభ భారీ విజయం సాధించిందన్నారు.కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులలో 86 మంది పక్క పార్టీల నుంచి వచ్చిన వారేనని ఎద్దేవా చేశారు. కానీ తమ పార్టీలో ఉంటే ఏ పదవీ లేకపోయినా గౌరవంగా బతకవచ్చునన్నారు. తెలంగాణలో ప్రజలకు స్వేచ్ఛ లేదని, గౌరవం లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారికి గౌరవంగా, స్వేచ్ఛగా బతకవచ్చునన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. అందుకే ప్రజలు స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ గెలుపు ప్రజలకు తక్షణ అవసరమన్నారు.

## జమిలి కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయాలు



వన్ నేషన్.. వన్ ఎలక్షన్ (ఒక దేశం, ఒకే ఎన్నికలు) అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశంలోనే కీలక నిర్ణయాలు తీసుకుంది. శనివారం (సెప్టెంబర్ 23న) ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకుంది. జమిలి ఎన్నికలపై అభిప్రాయాల సేకరణ చేపట్టడంతో పాటు సూచనలను తీసుకోవాలని నిర్ణయించింది. జమిలి కమిటీ

వివరాలు 2లో..

## యావత్ ప్రపంచానికి చైనా ముప్పుగా మారింది.. యుద్ధానికి సిద్ధమవుతోంది



- అమెరికాను ఓడించేందుకు చైనా 50 ఏళ్లుగా వ్యూహాలు రచిస్తోందన్న నిక్కీ హేలీ
- చైనా సైన్యం ఇప్పటికే కొన్ని విషయాల్లో అమెరికాతో సమానంగా ఉందని వ్యాఖ్య
- చైనాను ఎదుర్కొనేందుకు బలం, ఆత్మాభిమానం అవసరమన్న నిక్కీ

వివరాలు 2లో..

## మల్కాజిగిరి నుంచే పోటీ చేస్తా



మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. కొందరు కావాలనే సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కుత్బుల్లాపూర్, మేడ్చల్ సెగ్మెంట్ల నుంచి పోటీ చేయనున్నట్టు వదంతులు వ్యాపింపజేస్తున్నారని ఆవేదన వ్యక్తం

వివరాలు 2లో..

## నేడు మరో 9 వందేభారత్ రైళ్లను ప్రారంభించనున్న ప్రధాని మోదీ



- దేశంలో మరింత పెరగనున్న వందేభారత్ రైళ్ల సంఖ్య
- కొత్త రైళ్లకు వర్చువల్ గా పచ్చజెండా ఊపనున్న ప్రధాని మోదీ
- ఏపీ, తెలంగాణలకు రెండు వందేభారత్ రైళ్లు

వివరాలు 2లో..

## ఈ మూడు పార్టీలు దేశాన్ని నాశనం చేస్తున్నాయి




బీజేపీ, బీఆర్ ఎస్, ఎంఐఎం ఒకే విధంగా పని చేస్తున్నాయని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. ఈ మూడు పార్టీలు దేశాన్ని సర్వ నాశనం చేస్తున్నా యని ఆరోపించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రం ముందుకు పోవడం లేదన్నారు.కులాలు, మతాల వారీగా

వివరాలు 2లో..

## మన నార్కోటిక్ టీం.. పాన్ ఇండియా లెవల్లో ఇన్వెస్టిగేషన్ చేశారు



- నార్కోటిక్స్ పోలీసుల ఎదుట విచారణకు హాజరైన నవదీప్
- మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్ పై ఆరోపణలు
- ఇటీవల నోటీసులు పంపిన నార్కోటిక్స్ పోలీసులు
- రామ్ చందర్ అనే వ్యక్తితో ఉన్న సంబంధాలపై ఆరా తీసిన పోలీసులు

వివరాలు 2లో..

## మాదాపూర్‌లో రెండు భవనాలను క్షణాల్లో పేకమేడల్లా కూల్చేశారు



- రహేజా మైండ్ స్పేస్‌లో రెండు భవనాల కూల్చివేత
- ఏడు, ఎనిమిది బ్లాక్‌లలో రెండు నాలుగంతస్తుల భవనాలన్నీ ఆధునిక సాంకేతిక విధానంతో కూల్చేసిన వైనం
- పక్కన భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కూల్చివేత

వివరాలు 2లో..

## మోడీ షెడ్యూల్ మళ్లీ మారింది

- ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 30న రావాల్సిన ప్రధాని
- అక్టోబర్ 1కి మారిన ప్రధాని పర్యటన
- వచ్చే నెలలో అగ్రనేతలతో వరుస సభలు నిర్వహించే అవకాశం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనలో మరోసారి మార్పులు జరిగాయి. సెప్టెంబరు 30వ తేదీకి బదులు అక్టోబరు 1వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు మహబూబ్ నగర్ కు రానున్నారు ప్రధాని మోదీ. అక్టోబరు 1న మహబూబ్ నగర్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరవుతారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. అక్టోబరు 1న బీజేపీ భారీ బహిరంగసభను మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ ఐటీఐ మైదానంలో నిర్వహించనున్నారు. ఈ సభకు తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ప్రధాని



వివరాలు 2లో..

# ముష్టి రూ. 371 కోట్ల కోసం చంద్రబాబు దిగజారుతారా?

- మొదటి పేజి తరువాయి

ఆ మైకం ఎంత వరకు వెళ్లిందంటే... తల్లిని ఇంటి నుంచి బయటకు పంపించాడు. జైల్లో ఉన్నప్పుడు ఆయన కోసం వేల కిలోమీటర్లు నడిచిన చెల్లెలు షర్మిలను మెడబట్టి బయటకు గెంటాడు. ఆయన పాలన ఎలా ఉందంటే... రాజధాని లేని రాజ్యాన్ని నడిపిస్తున్నాడు. జగన్ పాలించే రాష్ట్రంలో రాజధానే లేదు. 151 సీట్లు ప్రజలిస్తే అది అహంకారంలోకి వెళ్లింది. ఒక్క ఛాన్స్ ఇస్తే బాగా పాలిస్తాడని ప్రజలు నమ్మారు. కానీ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జగన్ పాలిస్తున్నాడు. మాట్లాడిన వాడినల్లా కొట్టి, తిట్టి, భయపెట్టి నియంత మాదిరి జగన్ రాజ్యమేలుతున్నాడు. 74 సంవత్సరాల పెద్దమనిషి, ఈ దేశానికే నాయకుడు, వాజ్ పేయి ప్రభుత్వానికి సలహాదారుడిగా ఉన్న చంద్రబాబును జైల్లో పెట్టి రాక్షసానందం పొందుతున్నావా? నువ్వొక దుర్మార్గుడివి. 2021లో కేసు బుక్ అయింది. కేసులో ఉన్న వారంతా బెయిల్ పై ఉన్నారు. ఇప్పుడు చంద్రబాబును ఏ ఆధారాలు లేకుండా అరెస్ట్ చేయడం ఏమిటి? చంద్రబాబు వంటి పెద్ద మనిషిని అరెస్ట్ చేయాలంటే గవర్నర్ పర్మిషన్ తీసుకోవాలి. ఏపీలో టీడీపీ హయాంలో రూ. 7 - 8 లక్షల కోట్ల బడ్జెట్ చంద్రబాబు చేతుల మీదుగా ప్రజలకు వెళ్లింది. అలాంటి పెద్ద మనిషి ముష్టి రూ. 371 కోట్లకు దిగజారుతాడా? మాట్లాడేందుకు నీకు సిగ్గు, బుద్ధి వున్నాయా? మూడు సార్లు ముఖ్యమంత్రి, ఎన్నడూ ఏ ఆరోపణ కూడా రుజువు కాలేనటువంటి పెద్దమనిషి చంద్రబాబు. ఆయన ఏనాడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదు. చంద్రబాబు క్రిమినల్ కాదు.
వ్యక్తులే లేకుండా చేయాలనుకుంటున్నావా జగన్? ఈ నాలుగేళ్లు ఏం పీకావని నేను అడుగుతున్నా. ఎన్నికలు రేపు అనగా.. ఈరోజు చంద్రబాబును అరెస్ట్ చేయడంలో నీ ఉద్దేశం ఏమిటి? చంద్రబాబు వయసుకు విలువిచ్చి నీవు వెంటనే ఆయనకు క్షమాపణ చెప్పు" అంటూ జగన్ పై మోత్కుపల్లి ఫైర్ అయ్యారు.

# జమిలి కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయాలు

- మొదటి పేజి తరువాయి

తొలి భేటీలో సభ్యులకు సమావేశం అజెండా వివరించారు కమిటీ చైర్మన్ రామ్ నాథ్ కోవింద్. ఈ సమావేశంలో సభ్యులతో పాటు హోం మంత్రి అమిత్ షా, న్యాయశాఖ మంత్రి మేఘ్‌వాలా పాల్గొన్నారు. భేటీ అంతిమంగా జమిలి ఎన్నికలపై అభిప్రాయాల కోసం.. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని ప్యానెల్ నిర్ణయించింది. జాతీయ పార్టీలతో పాటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను సైతం ఆహ్వానించనున్నట్లు సమాచారం. వీళ్లతో పాటు
పార్లమెంట్‌లో ప్రతినిధులుగా ఉన్న రాజకీయ పార్టీలకూ ఆహ్వానం అందించనుంది. లా కమిషన్ నుంచి కూడా అభిప్రాయ సేకరణ చేపట్టాలని కోవింద్ కమిటీ నిర్ణయించింది. కార్యాచరణ ప్రణాళికలు, అధికారిక సంప్రదింపులు ఎలా జరపాలన్న అంశాలపై తొలిరోజు కమిటీ చర్చించింది. కేంద్రం నిర్దేశించిన పనులకు పేపర్ వర్కు తయారు చేయడం, అవసరమైన విషయాలపై లోతైన పరిశోధనలు చేయడంపై చర్చలు జరిగినట్లు తెలిసింది. ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే వర్చువల్?గా హాజరు కాగా.. కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి హాజరు కాలేదని కమిటీ ఓ ప్రకటనను విడుదల చేసింది.

## భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో అసోసియేషన్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ సతీమణి అరేకపూడి శ్యామలా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ముందు మొక్కులవాడు గణనాధుడు సిధి భుది నాదుడిని దర్శించుకుంటే సర్వపాపాలూ వైదొలగుతాయని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జనంపల్లి పురెందర్ రెడ్డి, తాండవ కృష్ణ, మూర్తి సూర్యనారాయణ, శ్రీధర్, శ్రీనివాసరావు, కళ్యాణ్ , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 ఎగ్జామ్స్ రద్దు ధర్నా లో కోదాడ నియోజకవర్గం అభ్యర్థి బానోతు బాలసుబ్రమణ్యం..

గ్రూప్ -1 ఎగ్జామ్ నిర్వహించడం చేతకాని తెలంగాణ



ప్రభుత్వం అంతకు ముందు పేపర్ లీకేజీ కారణంగా పరీక్షను రద్దు చేయ్యటం జరిగింది, మళ్ళీ మరో సారి సరియైన గైడ్ లైన్స్ పాటించకుండా బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేయకుండా మరియు %వాఎ=% షీట్ మీద సంతకాలు సరిగా చేయకపోవటం, 250 %వాఎ=% షీట్ ఎక్కువ రావటం, ఈ విధంగా గ్రూప్-1 పరీక్షలు నిర్యహించడం %ంజూంఎ% బోర్డు కి సిగ్గు చేటు అని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం వెంటనే %ంజూంఎ% బోర్డు ను రద్దు చేయాలనీ, ఎంతో కస్టపడి పై చదువు లకోసం చదుకోవటానికి యూనివర్సిటీ దాకా వస్తుంటే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని అలాంటి ప్రభుత్వం ఉన్నా వక్కటే లేకున్నా వక్కటే అని బాలసుబ్రమణ్యం మండిపడ్డారు..ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థి జేఏసీ, %ూణూఖ, మీూ, ూదీవూ, ణూ, చీూఖ×%, విద్యార్థులు మహా ధర్నా చేయటం జరిగింది.
ఈ కార్యక్రమం లో బానోతు బాలసుబ్రమణ్యం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ లీడర్, బీజేపీ సూర్యాపేట జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# ఈ మూడు పార్టీలు దేశాన్ని నాశనం చేస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

బీజేపీ విద్వేష రాజకీయాలు చేస్తోందన్నారు. వరంగల్ ప్రెస్ క్లబ్ లో జాగో తెలంగాణ సమావేశం నిర్వహించారు. అవినీతి అబద్దాల , విభజన విద్వేష రాజకీయాలను ఓడిద్దాం పేరుతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, ఆకునూరి మురళి, ప్రొ. పద్మజ షా, ప్రొ. వినాయక్ రెడ్డి, ప్రొ. వెంకట నారాయణ, డా. పృథ్వీరాజ్, ప్రొ.లక్ష్మీనారాయణ, డా. యాదగిరి చార్యులు పాల్గొన్నారు. దేశ సంపదను బీజేపీ కార్పొరేట్ లకు దోచి పెడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ వ్యవస్థ లంచగొండిగా మారిందన్నారు. చంద్రబాబు నుంచి ఇప్పటివరకు చాలామంది పాలన చూశానని, కేసీఆర్ లాంటి అవినీతి, మోసపూరిత పరిపాలన ఎక్కడా చూడలేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఓడిపోవాలి..
బీఆర్ఎస్ దిగిపోవాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ కు పక్షపాతులం కాదన్నారు. రాష్ట్రంలో ఆరు, ఏడు వరకు రాజకీయ పార్టీలు ఉన్నాయని, వాటిలో ఏ పార్టీకైనా ఓటు వేయండి అంటూ పిలుపునిచ్చారు. కేసీఆర్ కేవలం ఒక్క శాతమే న్యాయం చేసి.. 99 శాతం మోసం చేస్తాడన్నారు. ఎప్పుడు, ఎవర్ని, ఎలా తొక్కేయాలనే ఆలోచన చేస్తాడని ఆరోపించారు. బీజేపీ నాయకులు జై శ్రీరామ్ అంటారని, దాని వెనుక దాగి ఉన్న మోసాన్ని పసిగట్టాలని పిలుపునిచ్చారు.

# క్రీడా స్ఫూర్తి ని ప్రపంచానికి చాటి చెప్పిన అభినవ్....

**అభినవ్ మృతి తో దేశం మంచి క్రీడా కారున్ని కోల్పోయింది...**





అభినవ్ మృతితో దేశం మంచి క్రీడాకారుని కోల్పోయిందని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. శనివారం అభినవ్ 22వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అభినవ్ విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ చిచ్చర పిడుగు, ఆసియన్ ఛాంపియన్ మేకల. అభినవ్ 20 ఏళ్ల క్రితం క్రీడా జగత్తు లో ధ్రువ తారా గా మెరిసిన అభినవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం క్రీడా జగత్తు కు తీరని లోటు అన్నారు. అభినవ్ స్ఫూర్తితో కోదాడ నుండి భావి క్రీడాకారులు చెస్ లో రాణించాలన్నారు. కోదాడ ఖ్యాతి ని ఖండాంత రాలకు వ్యాపింప జేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అనంతరం నయా నగర్ లో మేకల అభినవ్ పేరిట ఉన్న వీధి ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అభినవ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణ,
సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ,ఎంఈఓ సలీమ్ షరీఫ్, చేస్ కరుణాకర్,దొంగరి .వెంకటేశ్వర్లు , పైడిమర్రి సత్తిబాబు, చందు నాగేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, సుంకరి అజయ్ కుమార్, రామినేని శ్రీనివాసరావు,దొంగరి శ్రీనివాస్, అంగీ రేకుల నాగార్జున, చందర్ రావు,తిపిరి శెట్టి. సుశీల, రాజు ,డాక్టర్ బ్రహ్మం,చింతాబాబు,కోమరగిరి రంగారావు, కోటేశ్వరరావు, , బొలిశెట్టి కృష్ణయ్య, ,సముద్రాల రాంబాబు, రామినేని .సత్యానారాయణ,బాగ్దాద్, పత్తిపాక.వేణుధర్, జనార్ధన్,నాగరాజు బొలిశెట్టి వెంకటేశ్వర్లు,పలువురు కౌన్సిలర్లు, క్రీడాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరో 9 వందేభారత్ రైళ్లను ప్రారంభించనున్న ప్రధాని మోదీ

దేశంలో వందేభారత్ రైళ్ల సంఖ్య మరింత పెరగనుంది. (సెప్టెంబరు 24) ప్రధాని నరేంద్ర మోదీ ఏకంగా 9 వందేభారత్ రైళ్లకు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ కొత్త వందేభారత్ రైళ్ల ద్వారా తెలంగాణ, ఏపీ, రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, కేరళ, గుజరాత్, ఒడిశా, బీహార్, ఝార?ండ్ రాష్ట్రాల ప్రయాణికులకు లబ్ది చేకూరనుంది. ఈ 9 వందేభారత్ ఎక్స్ ప్రెస్ లకు ప్రధాని మోదీ వర్చువల్ గా పచ్చజెండా ఊపి ప్రారంభోత్సవం చేయనున్నారు. దేశంలో అత్యంత వేగంగా వెళ్లే రైళ్లుగా వందేభారత్ ఎక్స్ ప్రెస్ లు పేరుగాంచాయి. సాధారణ రైళ్లతో పోల్చితే వీటిలో ప్రయాణిస్తే సగటున రెండున్నర గంటల సమయం ఆదా అవుతుంది. రేపు ప్రారంభోత్సవం జరుపుకునే కొత్త వందేభారత్ రైళ్లలో హైదరాబాద్-బెంగళూరు, విజయవాడ-చెన్నై సర్వీసులు కూడా ఉన్నాయి. విజయవాడ-చెన్నై వందేభారత్ రైలును తిరుపతికి తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని రేణిగుంట మీదుగా నడపనున్నారు.

## యావత్ ప్రపంచానికి చైనా ముప్పుగా మారింది.. యుద్ధానికి సిద్ధమవుతోంది

చైనా విషయంలో ప్రపంచ దేశాలన్నీ జాగ్రత్తగా ఉండాలని అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న నిక్కీ హేలీ అన్నారు. యావత్ ప్రపంచానికి చైనా ముప్పుగా పరిణమించిందని... ఆ దేశం యుద్ధానికి సిద్ధమవుతోందని చెప్పారు. అమెరికాను ఓడించేందుకు గత 50 ఏళ్లుగా చైనా వ్యూహాలు రచిస్తోందని అన్నారు. చైనా సైన్యం ఇప్పటికే కొన్ని విషయాల్లో అమెరికాతో సమానంగా ఉందని చెప్పారు. మన దేశ వాణిజ్య రహస్యాలను చైనా తెలుసుకుంటోందని తెలిపారు. చైనాను ఎదుర్కొనేందుకు మనకు ఆత్మబలం, ఆత్మాభిమానం అవసరమని చెప్పారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ విధివిధానాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.
తాను అమెరికా అధ్యక్షురాలిగా ఎన్నికైతే మధ్యతరగతి ప్రజలకు నిజమైన ఆర్థిక స్వేచ్ఛను అందించడానికి కృషి చేస్తానని చెప్పారు. శ్రామిక కుటుంబాల ఆదాయపు పన్నును తగ్గిస్తానని తెలిపారు. బైడెన్ ప్రభుత్వం చేపట్టిన 500 బిలియన్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ సబ్సిడీలను తొలగిస్తానని... దీంతో శత్రు దేశానికి మన దేశ ద్వారాలు మూసుకుపోతాయని చెప్పారు.

## మన నార్కోటిక్ టీం.. పాన్ ఇండియా లెవల్లో ఇన్వెస్టిగేషన్ చేశారు

మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్ నార్కోటిక్ విచారణ ముగిసింది. దాదాపు ఆరుగంటలపాటు నవదీప్ ను నార్కో అధికారులు విచారించారు. రిమోట్ లింక్ ఇన్వెస్ట్ చేసి విచారణ జరిపారు. నింది తులు దేవరకొండ సురేష్, రామచంద్రతో నవదీప్ కు ఉన్న పరిచయాలపై ఆరా తీశారు అధికారులు. నిందితులు సురేష్, రామచంద్ర అకౌంట్ లోకి నవదీప్ డబ్బులు బదిలీ చేసినట్టు గుర్తించారు. సినీ ఫైనాన్సర్ వెంకటరత్నారెడ్డితో ఉన్న పరిచయాలపై కూడా ఆరా తీశారు. దీంతోపాటు నవదీప్ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్, వ్యాపారాలకు సంబంధించిన వివరాలను కూడా నార్కో టీం అడిగారు.
హీరో నవదీప్ మాట్లాడుతూ.. డ్రగ్స్ కేసులో నాకు నోటీసులు ఇచ్చినందుకు నేను హాజరయ్యాను... డ్రగ్స్ కేసులో సిపి సివి ఆనంద్ ఎస్పీ సునీత రెడ్డి నేతృత్వంలో టీం బాగా పనిచేస్తుంది... రామచంద్ర అనే వ్యక్తి నాకు పరిచయం అన్నమాట వాస్తవమే.. నేను ఎక్కడ డ్రగ్స్ తీసుకోలేదు, కొనుగోలు చేయలేదన్నారు నవదీప్.
గతంలో ఒక పబ్ ను నిర్వహించినందుకు నన్ను పిలిచి విచారించారు.. గతంలో సిట్, ఈడీ విచారించింది ఇప్పుడు టీఎస్ %చీూదీ% విచారిస్తుంది.. అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను.. అవసరం ఉంటే మళ్లీ పిలుస్తామని చెప్పారని నవదీప్ తెలిపారు.

## మాదాపూర్‌లో రెండు భవనాలను క్షణాల్లో పేకమేడల్లా కూల్చేశారు

హైదరాబాద్‌లోని మాదాపూర్ మైండ్ స్పేస్‌లో రెండు భారీ భవనాలను ఆధునిక సాంకేతిక విధానాలతో కేవలం ఐదు నిమిషాల్లోనే కూల్చివేశారు. రహేజా మైండ్ స్పేస్‌లోని ఏడు, ఎనిమిది బ్లాక్‌లలో నాలుగు అంతస్తుల భవనాలు రెండు వేర్వేరుగా ఉన్నాయి. ఈ భవనాల స్థానంలో కొత్తవి నిర్మించడం కోసం రెండింటినీ కూల్చివేశారు. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రెండు భవనాలను నిమిషాల్లోనే కూల్చేశారు. పక్కన ఉన్న భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ భవనాలను పేకమేడల్లా కూల్చేశారు.

## మోడీ షెడ్యూల్ మళ్లీ మారింది

- మొదటి పేజి తరువాయి

సభను 2023 ఎన్నికల శంఖారావం సభగా బీజేపీ రాష్ట్ర నేతలు చెబుతున్నారు. బహిరంగ సభను చాలా ప్రతిష్టత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకులు.. కనీసం లక్ష మందిని సభకు తరలించేలా జన సమీకరణపై దృష్టి పెట్టారు. సభా ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర నేతలు జితేందర్ రెడ్డి, ఆచారి పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ నేతలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీని గ్రామాల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును, కాంగ్రెస్ గ్యారెంటీలపై విమర్శలు చేస్తూ.. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

# మల్కాజిగిరి నుంచే పోటీ చేస్తా

- మొదటి పేజి తరువాయి

చేశారు. ఇవాళ మైనంపల్లిని కలిసేందుకు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి రావడంతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ.. తనకు పదవులు ముఖ్యం కాదని, కార్యకర్తలే ప్రధానమని చెప్పారు. వాళ్ల కోసం అవసరమైతే ప్రాణత్యాగానికి కూడా వెనుకాడబోనని అన్నారు. తమ కోసం బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చిన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్...





- మంత్రి మల్లారెడ్డి సహకారంతో 60000 వేయిలా రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన డిప్యూటీ మేయర్ శ్రీనివాస్...

**జవహర్ నగర్,సెప్టెంబర్ 23,(శుభ తెలంగాణ)**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు శనివారం డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కార్యాలయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని పాపయ్య నగర్ లో నివాసముండే కె మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేయగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు తెలపగా కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో మంజూరైన 60000 వేయిల రూపాయల చెక్కును డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మల్లేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి వేలకు వేలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ఆయన అన్నారు ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు రంగా శ్రీమన్నారాయణ మల్లేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కి సమ్మె నోటీసు ఇచ్చిన ఈ పంచాయతీ ఆపరేటర్లు



**రాయికోడ్ శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కి, ఎంపీ ఓ కు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అనిల్, సంజీవ్ జోషి, జహీర్,నవీన్ కుమార్,పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు




**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధులకు అవగాహన పెంచాలని సై ఎస్సై మైబెల్లి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాసవి ఇంటర్ కాలేజ్ ,కార్తికేయ డిగ్రీ కళాశాల కాలేజీ విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, యువత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లలో ఇంటర్నెట్ వాడడం ఎక్కువైందని, అపరిమితంగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారన్నారు. ఇలాంటి వారంతా సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మిత్రులకు, కుటుంబ సభ్యులకు, ప్రజలకు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినిలు, మహిళలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని ఆన్‌లైన్‌లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి సత్యనారాయణ, పిసి బాబురావు,డబ్ల్యుపిసి మీనాకుమారి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు,పోలీసుల విధుల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు



**యాచారం శుభ తెలంగాణ :** పోలీసుల విధుల పట్ల,సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన పెంచాలని ఎస్సై ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మేడిపల్లి గ్రీన్ ఫార్మసిటీ పోలీస్‌స్టేషన్‌లో మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, యువత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లలో ఇంటర్నెట్ వాడడం ఎక్కువైందని, అపరిమితంగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారన్నారు. ఇలాంటి వారంతా సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మిత్రులకు, కుటుంబ సభ్యులకు, ప్రజలకు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు. నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు ఆయుధాల వాడకం ఆత్మరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని ఆన్‌లైన్‌లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నగూడెం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షునిగా మాచర్ల రవి



**శుభ తెలంగాణ :**నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన మాచర్ల రవి బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల రవి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పథకాలను అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేయడంలో నా వంతు కృషి నేను సోషల్ మీడియా వేదికగా చేస్తానని వారు అన్నారు .నాకు ఈ అవకాశాన్నిచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# విఘ్నేశ్వరుడి వద్ద...అన్నదానం

- హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక కేంద్రం సుందరయ్య కాలనీలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. నేక్కంటి సుబ్రహ్మణ్యం కుమారి దంపతులు, జాజుల నరసింహ పుష్ప దంపతులు, తోటకూర సత్యనారాయణ జ్యోతి దంపతులు, కేలోతు రాంకుమార్ గీత దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి విగ్రహాదాత గూడూరు నవీన్ రెడ్డి, హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు రొండి మల్లేష్, వెంకన్న గౌడ్ బండిగారి, మహేష్, దుర్గారావు, శ్యామ్, సత్యనారాయణ, నితిన్ , జమేందర్ రెడ్డి, ఉండారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ - అంగన్వాడీలకు సంపూర్ణ మద్దతు.



**శుభ తెలంగాణ :** కురవి మండలంలో 13వ రోజు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలియజేసి భూపాల్ నాయక్ ఆర్థిక సహకారం అందజేయడం జరిగింది. అంగన్వాడీలు చేసే న్యాయపోరాటానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి - లేకుంటే అంగన్వాడీల ఆగ్రహానికి ప్రభుత్వం పడిపోవడం ఖాయం. అంగన్వాడీల రిపోర్టు ప్రకారమే - వ్యవస్థ ప్రభుత్వం నడుస్తుంది - అది ప్రభుత్వానికి కూడా తెల్సు . అంగన్వాడీలు చేసే ప్రతి పోరాటంలో నా మద్దతు తప్పకుండా ఉంటుంది అని భూపాల్ నాయక్ భరోసా ఇచ్చారు. అనంతరం భూపాల్ నాయక్ ఆర్థిక సహాయం గా సిఐటియు మండల కార్యదర్శి పోతుగంటి మల్లయ్య , అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుగులోతు సరోజ గార్లకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురవి మండల ఇంఛార్జి భీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి డివై గిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగన్న గౌడ్, విష్ణు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు నాయక్,జిల్లా నాయకులు సిద్దు నాయక్ టీమ్ సభ్యులు,అంగన్వాడి ఉద్యోగులు ,హెల్పర్లు పాల్గొన్నారు

# సామాజిక బాధ్యతగా 25 సోలార్ వీధి దీపాలు...

విర్బక్ యానిమల్ హైల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో



**అబ్దుల్లాపూర్మెట్ శుభ తెలంగాణ ::** అబ్దుల్లాపూర్మెట్ మండలం ఖుత్బుల్లాపూర్ గ్రామంలో సామాజిక బాధ్యతగా వీధి దీపాలను అందించినట్లు విర్బక్ యానిమల్ హైల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సేల్స్ విభాగం వైస్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్ పునే, ఆర్బీఎం ఎండీ సిరాజుద్దీన్ పేర్కొన్నారు. గ్రామంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 25 సోలార్ వీధి దీపాలను సర్పంచ్ ముద్దం స్వరూప వీరస్వామి యాదవ్, ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్, మండల పశువైద్యాధికారి డా. నరసింహరావు లు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు నీల్, కైలాష్, వెంకటేశ్, సంతోష్, స్థానిక పశువైద్యాధికారి మురళి, గ్రామస్థులు బాల్రాజ్ గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ

- తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్,
- రాష్ట్ర ప్రచార కార్యదర్శి వీరయ్య



**శుభ తెలంగాణ :**16వ శతాబ్దపు తొలి తెలుగు కవయిత్రి. మాతృశ్రీ కవయిత్రి మొల్లమాంబ, తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను రాసింది కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయలు సమయం (16వ శతాబ్దం) లో మొల్ల శైలి చాలా సరళమైంది, రమణీయమైంది. ఆనాటి కాలంలో మహిళ లలో అభ్యుదయ భావాలు కల్గించిన మాత్రుమూర్తి ఆమె స్త్రీ కి విద్య అవసరం లేదు. అక్షరాస్యత వైపు అడుగులు వేయాల్సిన పనిలేదని మహిళలను పక్కనపెట్టిన ఆ రోజుల్లో తన కలంతో అందరికీ సమాధానం చెప్పి రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి ఇంతకు ఇంత గొప్ప చరిత్ర ను వివరించారు. మహేశ్వరం మండల కేంద్రంలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి ఆనంద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వీరయ్య, కాసుల సురేష్, అధ్యక్షులు ఎగిరే శెట్టి బాలయ్య, మహేశ్వరం మండలం కుమ్మర సంఘం అధ్యక్షులు మాదుగుల రాజు, ఆడాల గణేష్, మోహన్ గట్టుపల్లి కుమార్, గట్టుపల్లి వెంకటేష్, ఆకలి పెల్లి జంగయ్య, ఆకలి పెల్లి పరమేష్కుమార్, శంకర్, ఎగిరిశెట్టి శంకర్, ఎగిరిశెట్టి వెంకటేష్, ఎగిరి శెట్టి రాజు, ఎగిరిశెట్టి నరేష్, కుమ్మరి మధుకర్, కుమ్మరి రమేష్, ఆలూరి జంగయ్య, జాబాల సుభాష్, బాలమణి, సుధీర్, చంద్రన్న, కాసుల మహేందర్, అమీర్పేట శీను, బొడ్డుపల్లి రవి, శ్రీశైలం, సత్తయ్య, శీను, కృష్ణ, యాదయ్య, శ్రీశైలం,వీరేష్ నరసింహ, మహేష్, నరేష్, సురేష్, సాయి రాజు, పెంటయ్య, చంద్రయ్య, అంజయ్య, సదానందం, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- సిసి రోడ్డులు, ఓపెన్ జిమ్, మార్కెట్ యార్డ్ లను ప్రారంభించిన
- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**శుభ తెలంగాణ :**పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండల కేంద్రంలో 1 కోటి 35 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన, సిసి రోడ్డులు, ఓపెన్ జిమ్, మార్కెట్ యార్డ్ లను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.

కందుకూరు నుండి ఫార్మాసిటీ రోడ్డు వరకు 1 కోటి 32 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

అనంతరం కందుకూరు టంకరి రాంరెడ్డి గార్డెన్ లో ఇండ్ల స్థలాల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ మన ప్రాంతానికి 176 కోట్లతో మెడికల్ కళాశాలను మంజూరు చేసారన్నారు. అక్టోబర్ ఒకటో తేదీన మెడికల్ కళాశాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు ముచ్చర్ల గేటు వరకు మెట్రో ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. అదేవిధంగా న్యాయ శాస్త్ర విద్య అభ్యసించాలనుకునే వారికోసం రెసిడెన్షియల్ లా కాలేజీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఒక విజన్ తో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళు న్నారని,ప్రతి ప్రాంతంపై అవగాహన ఉంటుందని,ఇటీవల పాలమూరు ప్రాజెక్ట్ ప్రారంభానికి వెళ్తున్నప్పుడు ఆయా గ్రామాలను చూస్తూ మెట్రో ముచ్చర్ల గేటు వరకు ఏర్పాటు అయ్యే విషయాన్ని మరొకసారి గుర్తు చేసారన్నారు. ఈ ప్రాంతపై ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ప్రత్యేక అభిమానం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళు న్నారన్నారు. పెద్ద కుటుంబం ఉన్న చిన్న ఇల్లు ఉన్న వారికి,స్వంత ఇల్లు లేని వారికి,అర్హులైన పేదప్రజలకు ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు తెలిపారు. స్వంత జాగా ఉన్న వారికి గృహ లక్ష్మీ పథకం కింద 3 లక్షలు ఇస్తున్నట్లు, పేదింటి ప్రజల స్వంతింటి కల నెరవేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి లో రాజకీయాలకు తావులేకుండా, అందరికీ మేలు జరిగే కార్యక్రమాలు చేపడుతున్నామని, పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. గతంలో గ్రామాలు ఎట్లుండెనో పల్లె ప్రగతి తర్వాత నేడు ఎలా మారాయో చూడాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మరొక సారి మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసారని అందరి సహాయ సహకారాలు అందించి, ఆశీర్వదించాలని కోరారు. కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్,ఆసరా పెన్షన్లు,రైతు బంధు,రైతు భీమా,24 గంటల విద్యుత్, ఇంటింటికి నల్లా,తదితర కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అండగా ఉండాలని,మరొకసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరం అంబేద్కర్ చౌరస్తాలో టిడిపి నాయకుల నిరసన

- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను వెంటనే విడుదల చేయాలి
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతు జగదీశ్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవీంద్రచౌహాన్




**శుభ తెలంగాణ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్ రెడ్డి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి సవింద్రచౌహాన్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతు జగదీశ్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవీంద్రచౌహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు హాయంలో ఆయన ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి అంటే ఏంటో నిరూపించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు ఆయన కల్మషం లేని వ్యక్తి ఏ తప్పు చేయని వ్యక్తి అయినా అనవసరంగా కావాలని తప్పుడు కేసు బనాయించి చంద్రబాబు నాయుడు గారిని జైల్లో పెట్టడానికి దారుణమైన పరిస్థితి దీనికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరఫునుంచి మేము ఖండిస్తున్నాం అదేవిధంగా ఆయన 16 నెలలు జైల్లో ఉన్నాడని చంద్రబాబు నాయుడు గారిని కనీసం 16 రోజులను జైల్లో ఉంచాలి అనే ఉద్దేశం తోటి ఒక సైకో మాదిరిగా వ్యవహరిస్తుండు ఇది మంచిది కాదు జగన్మోహన్ రెడ్డి నీకు మేమిచ్చే వార్నింగ్ ఇదే వచ్చే ఎన్నికల్లో మేము గెలుస్తాం మాదే అధికారం వస్తుంది నాకు ఆంధ్రప్రదేశ్లో అప్పుడు నీకు ఇదే కత్తి దీని కంటే దారుణమైన గతి ఏర్పడుతుందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయాదవ్ బడంగ్ పేట అధ్యక్షుడు కృష్ణ యాదవ్, కొమరేష్ పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు బాల్ రాజ్, కందుకూరు మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసమ్మ, అదేవిధంగా మహేశ్వరం మండల అధ్యక్షుడు పల్నాటి నరేష్, మహేశ్వరం టిడిపి పార్టీ నాయకులు చిప్పిశెట్టి మల్లేష్ రేవల్లే గోపాల్ చంద్రు నాయక్ దేవా నాయక్ రాము నాయక్ పుల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ అక్రమంగా అరెస్టు చేశారు.

## ప్రాణాలైనా అర్పిద్దాం మండలాన్ని సాధిద్దాం

- బిజెపి నాయకులు కొత్త రామచంద్రు



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వేములకొండను నూతన మండలం ఏర్పాటు చేయుట కొరకు అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిర దీక్ష కార్యక్రమం లు నేటికీ 428 రోజులు గడిచినవి ఈ కార్యక్రమం లు సుదీర్ఘకాలంగా ప్రసన్న దీక్ష కార్యక్రమం లు మండల ఏర్పాటు కోసం కొనసాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ వాసి బిజెపి మండల నాయకులు కొత్త రామచంద్రు సంఘీభావం తెలుపుతూ వలిగొండ మండలము దూరం ఉన్నందున వేములకొండను గనుక మండలం గా ప్రకటించినట్లయితే మా చుట్టుపక్కల గ్రామాల వారికి పరిపాలన సౌలభ్యం చేకూరుతుందని అన్నారు ప్రతిరోజు బ్యాంకు పనుల కోసం దావకాన కోసము వెటర్నరీ హాస్పిటల్ కలదు. వీటి సేవల కొరకు నిత్యము మేము వేములకొండకు వచ్చి వెళ్తుంటాము కాబట్టి అదే విధంగా మండలంగా ఏర్పాటు చేసినట్లయితే చుట్టూ 12 గ్రామాల వారికి పరిపాలన సౌలభ్యంగా ఉంటుందని ప్రభుత్వము ప్రజాప్రతినిధులు పరిశీలన చేసి శీఘ్రగతిన వేములకొండను మండలంలో ప్రకటించవలెనని కోరినారు ఇక్కడ మండలం ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము త్వరితగతిన మండలము చేయవలెనని ఇక్కడ గ్రామస్తులు కోరుచున్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ దరఖాస్తు తీసుకుంటున్న కార్యదర్శి



**శుభ తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన కానుంచి గ్రామానికి కేటాయించే నిధులతో గ్రామానికి అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చెయ్యకుండా సర్పంచులు అవినీతి చేస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే... జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని బొడోనికుంటా తండా గ్రామపంచాయతీ కి చెందిన గ్రామ సర్పంచ్ బాణోతు సోమని గ్రామానికి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధి చెయ్యడానికి కాకుండా అవినీతి చేస్తూ ప్రశ్నించే గ్రామస్థులను భయపెడుతున్నాడని అందుకే గ్రామ పంచాయతీ లో ఆర్టీఐ (సమాచార హక్కు చట్టం) కింద గ్రామ నిధులను మాకు ఇవ్వలని ఎల్ హెచ్ పీ ఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు దారావత్ బాలు జాదవ్ గ్రామ కార్యదర్శి రవికి ధరకాస్తు ఇచ్చరు.

## టిప్పర్ మట్టి ఆల్ లోడ్ చేస్తుండగా కరెంటు వైర్లు తగిలి వ్యక్తి మృతి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** ఉప్పరిగూడ వ్యవసాయ పొలంలో టిప్పర్ తో మట్టి పని చేస్తుండగా పొరపాటున టిప్పర్ హైడ్రాలిక్ పైన ఉన్న కరెంటు తీగలకు తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన అందుగుల అబ్బయ్య తండ్రి బాలయ్య వయస్సు (35 ) భార్య పది సంవత్సరాల క్రితమే మరణించింది. ఇతనికి ఇద్దరు కుమారులు జీవనాధారం కోసం ట్రిప్పర్ క్లీనర్ గా పనిచేస్తున్నాడు. గత 15 నెలల నుండి మాదాపురానికి చెందిన బత్తుల వీరాస్వామి వద్ద టిప్పర్ క్లీనర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన అన్నుల చంద్రారెడ్డి వ్యవసాయ పొలంలోకి ట్రిప్పర్ తో మట్టి ఆన్ లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రిప్పర్ హైడ్రాలిక్ ను పైకిలేపగా పైన ఉన్న కరెంటు తీగలకు తాకి పక్కనున్న ట్రక్ రాడు తీయడంతో విద్యుత్తు ప్రసారం అయ్యి స్పృహ కోల్పోవడం జరిగింది. ఇది గమనించి వెంటనే ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు మరణించడం జరిగింది. కేసు నమోదు చేసుకొని ఇబ్రహీంపట్నం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ రామకృష్ణ తెలిపారు.

## గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న - బండి రమేష్



**శుభ తెలంగాణ :** గణేష్ వేడుకలలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ హఫీజ్ పెట్ డివిజన్ రామకృష్ణ నగర్, సాయి కృప అపార్ట్మెంట్స్ దగ్గర ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజగదిలో లేదా మండపాలలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేయాలి. వినాయక చవితి రోజు నుండి విఘ్నేశ్వరుడికి నవరాత్రి పూజలు ప్రారంభమవుతాయి. ఈ 9 రోజుల పాటు భక్తిగీతలు పాడుతూ.. భజనలు చేస్తూ ఆధ్యాత్మిక భావనలో ఉంటారు. అయితే కొంతమంది తమ తాహతును బట్టి మూడు రోజుల నుండి 14 రోజుల వరకు ఈ ఉత్సవాలనునిర్వహిస్తారు.
వినాయకుడిని ఈ పవిత్రమైన తిథి రోజున, భక్తిశ్రద్ధలతో పూజిస్తే, వారికి ఎలాంటి కష్టాలు రావని చాలా మంది నమ్ముతారు. ఎందుకంటే విఘ్నేశ్వరుడికి ఆ సర్వేశ్వరుడు విఘ్నాధిపత్యం ఇచ్చారు. భాద్రపద శుద్ధ చవితి రోజున గణాధిపత్యం పొందిన రోజు అని కొందరు భావిస్తారు. మహేశ్వరాది గణాలకు గణపతి అధిపతి. అంటే అందరి దేవుళ్లకు ఆయనే అధిపతి. బ్రహ్మ సృష్టి కార్యాన్ని మొదలుపెట్టే ముందు గణపతిని పూజించినట్టు రుగ్వేదం చెబుతోంది అని అన్నారు. కార్యక్రమంలో సాయి కృపా అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు , మరియు అపార్ట్మెంట్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 15 వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :** కంటి చూపు లోపించిన వారికి, కంటి పరీక్షలు చేయించి మెరుగైన కంటి అద్దాలను అందజేసిన ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్. రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో సమాజానికి, పేద ప్రజలకు ఎవరైతే సేవ చేస్తారో వారినే ఎన్నుకోవాలని సూచించారు...చూపు మందగించి వైద్య ఖర్చు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదల కోసం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ వద్ద ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి వెంకట పాపయ్య నగర్ , ఉజ్జయిని మహంకాళి నగర్, పంచమి బస్తి , ఆల్విన్ కాలనీ, ధరణి నగర్ కాలనీ వాసులకు దాదాపు 500 మందికి కంటి అద్దాలను అందజేశారు. సమాజానికి ఎవరైతే అవసరమో పేద ,బడుగు,బలహీన వర్గాల కోసం కృషి చేస్తూ అభివృద్ధిని కాంక్షించే వారికి రేపు పట్టం కట్టాలని కంటి పరీక్షల కోసం వచ్చిన లబ్ధిదారులకు బిక్షపతి యాదవ్ సూచించారు. నేడు రాజకీయ నాయకులు ప్రజాసేవ పక్కన పెట్టి తన సొంత ప్రయోజనాల కోసం తప్పు తోవ తొక్కుతున్నారని తెలుపుతూ అంకితభావంతో ప్రజల పక్షాన నిలిచే నాయకులను ఎన్నుకొని మన పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి రెడ్డి, యాదవ రెడ్డి, రామరాజు, కృష్ణ గౌడ్, కుమార్ యాదవ్, శ్రీకాంత్ ,రవీందర్ రెడ్డి ,రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణరావు, నరసింహారెడ్డి, రాయల్, ఎత్తరి రమేష్, షేక్ చాంద్, సుధాకర్, దేవీ రెడ్డి, పద్మ, సైదమ్మ ,అనూష మొదలగు వారు పాల్గొన్నారు.

## నిజాంపేట్ పరిధిలోని పలు కాలనీలలో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిరహించిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్...



**శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అద్యేక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులూ కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్ సభ్యులు, మరియు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మా కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్

- హిందూ బంధువులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలపై ఆక్రోశం ఏందుకు...?
- మీర్పేట్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ కార్పొరేటర్ అనుచరుల వీరంగంపై అందెల శ్రీరాములు గరంగరం



**శుభ తెలంగాణ :** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో నందిహిల్స్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం నిర్వాహకులపై స్థానిక బీ.ఆర్.ఎస్ కార్పొరేటర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తన అనుచరులతో కలిసి నిర్వాహన కమిటీపై దాడి చేశారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ పలు గణేష్ మండపాల నిర్వాహక కమిటీ సభ్యులు, అందరూ నిరసన తెలిపారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసినందుకు హిందూ బంధువులందరూ దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మంత్రి సబితమ్మను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ వీరాకర్ణరెడ్డి, గూడెపు ఇంద్రసేన, గౌర శీను, బంగారు అనిత ప్రభాకర్, మీర్పేట్ కార్పొరేటర్లు .. కీసర గోవర్ధన్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్, కరుణానిధి, నరసింహ యాదవ్ సహా తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కరుణా, కటాక్షం ప్రజలపై తప్పక ఉంటుంది..

- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



**శుభ తెలంగాణ :** విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో మన నల్లగండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ఈరోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగండ్ల హుడా కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐక్యమత్యంతో సోదర భావంతో అందరూ ఆనందంగా జీవించాలని అన్నారు.
విఘ్నేశ్వరుని కరుణా, కటాక్షం ప్రజలపై తప్పక ఉంటుందన్నారు ఆ గణనాథుడు ప్రతి మనిషి అజ్ఞానాన్ని తొలగించి మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు. హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. తదనంతరం లడ్డు వేలం పాటలో పాల్గొని మొదటి లడ్డును 30 వేలకు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి ని, రెండు లడ్డును 70 వేలకు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీ జావీద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, ప్రధాన కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్, రంగస్వామి, వెంకటేష్, శంకర్,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



ఇబ్రహీంపట్నం , శుభ తెలంగాణ :కాలినడకన వెళుతున్న వ్యక్తికి రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇబ్రహీంపట్నం పోలీసులు, స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపల్లి రాజశేఖర్ తండ్రి యాదయ్య వయస్సు 30 శనివారం 11 గంటలకు దండు మైలారం పొలిమేరలో కాలినడకన వెళుతుండగా మార్గమధ్యంలో తూము బాయి మర్రి వద్ద కు చేరుకోగానే దండుమైలారం గ్రామ శివారులో పంచర్ షాప్ వద్ద ప్రమాదవశాత్తు రోడ్ సైడ్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది మృతుడి బావ నూతన గడ్డి శేఖర్ కు ఫోన్లో సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఇబ్రహీంపట్నం పోలీసులు ఉదయాన్నే పంచనామ నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రి తరలించినట్టు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్సై మారేయ తెలిపారు.

# అలుపెరుగని కార్మికోద్యమ నేత కామ్రేడ్ ముక్తార్ పాష వర్ధంతి సభలను జరపండి

- మాదంశెట్టి నాగేశ్వరరావు



శుభ తెలంగాణ :పెంకు కార్మికుల ,హమాలి, భవన నిర్మాణ తదితర అసంఘటిత కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన కార్మిక యోధుడు కామ్రేడ్ ముక్తార్ పాషా అని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి)రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మిక అడ్డాలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పాషా 3వ వర్ధంతి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాష చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సుదీర్ఘ పోరాటం చేశాడని ఆ క్రమంలోనే ఐఎఫ్టియు అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడని అన్నారు.ఆయన నిర్వహించిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే పెంకు,ఇటుక బట్టీల కార్మికులు మెరుగైన సౌకర్యాలు సాధించుకోగలిగారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు హరిస్తున్న ఈకాలంలో పాషా లేకపోవడం పూడ్చుకోలేని నష్టమన్నారు.కార్మికులు తమహక్కుల రక్షణ కోసం బలమైన ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన సమయంలో పాషా మరణం కార్మికోద్యమాలకు తీరని లోటని అన్నారు. ఐ ఎఫ్ టి యు పిలుపుమేరకు ఈ నెల 24 నుండి 30 వరకు పాషా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గుండ్ల రామన్న, రమేష్,ప్రభుదాస్, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ చెరువులో చేపపిల్లలను వదిలిన: మున్సిపల్ చైర్పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి..



శుభ తెలంగాణ : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమముల గ్రామంలో పోచమ్మ చెరువులో చేపపిల్లలని మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, స్థానిక కౌన్సలర్ మోతె మణెమ్మ రామలింగం చేపపిల్లలను వదిలారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం పోచమ్మ చెరువులో చాప పిల్లలను వదలడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తలారి వీరస్వామి ముదిరాజ్, గూడూరు శ్రీనివాస్ గౌడ్, సన్నిల సురేష్, నడికుడి సురేష్, తలారి అరవింద్, తలారి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజల్లోకి ఓటర్ వెరిఫికేషన్, ప్రభుత్వ పథకాలు...



ఎల్బీనగర్, శుభ తెలంగాణ :ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 242 హైకోర్ట్ కాలనీలో మొదటి రోజు హయత్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ వెరిఫికేషన్, ప్రభుత్వ పథకాలు గురించి ఓటర్స్ కి తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, మాజీ అధ్యక్షులు గుడల మల్లేష్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, గుత్త లక్ష్మారెడ్డి, గుజ్జ జగన్మోహన్ రెడ్డి, దీపావళి శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అంజలి గౌడ్, రజిత, మంజుల, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని కోల్పోయిన చిన్నారులకు కే.వి.ఎస్ ట్రస్ట్ చేయూత.

- కెవిఎస్ ట్రస్ట్ చైర్మన్ కొండమడుగు శ్రవణ్ కుమార్



చౌటుప్పల్ (శుభ తెలంగాణ :చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన ఆరో వార్డు ఇట్టగోని లింగస్వామి భార్య లలిత గత కొన్ని రోజులుగా గుండె సమస్య తో బాధపడుతూ గతవారం మృతి చెందారుంది. ఈ యొక్క దంపతులకు ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబంలో అనుకోకుండా భార్య లలితకు గుండె సంబంధిత వ్యాధితో చాలాకాలంగా బాధపడుతూ గత ఏడు రోజుల క్రితం లలిత మరణించడం జరిగింది. దీనితో ఆ యొక్క చిన్న పిల్లలకు తల్లిదూరం కావడంతో తీవ్ర శోకంలో మునిగిపోవడం జరిగింది. ఈ విషయం కెవిఎస్ సేవా ట్రస్ట్ గౌరవ సలహాదారుడు, తంగడపల్లి మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకర్ చారి కెవిఎస్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రవణ్ కుమార్ కి తెలపడంతో వెంటనే స్పందించారు. సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రావణ్ కుమార్ దాతలు గాంధీ సేవ ట్రస్ట్ శ్యాంసుందర్ రెడ్డి, నిమ్మల అచ్చయ్య, ముమ్మడి శివ కుమార్ చారి సహకారంతో దశదినకర్మలకు 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రావణ్ కుమార్ దాత కొంతమ్ భాస్కర్ రెడ్డి సహకారం తొ ఆ కుటుంబ సభ్యులకు ఖర్చులకోసం 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సహాయంతో ఆ కుటుంబానికి అండగా నిలిచి తల్లి లేని చిన్నారులకు తన ట్రస్టు ద్వారా చదివించడానికి తన ట్రస్ట్ చిన్నారులకు పూర్తి సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ సభ్యులు ఊదరి రాజ్ కుమార్, ఆరో వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు, రావుల లింగస్వామి, గ్యార సుధాకర్,ప్రెస్ సభ్యులు జిట్టా లక్ష్మణ్,శ్రీను,బియ్య చక్రి,నాగరాజు గ్రామస్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంతో గడ్డి మందు పిచికారి చేయడంతో పత్తి పంట ధ్వంసం

- పగతో చేసిన పనికి పత్తి పంట నాశనం
- నష్టపరిహారం చెల్లించాలని బాధితుల ఆవేదన



వలిగొండ శుభ తెలంగాణ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో పత్తి చేనుపై గడ్డినీ చంపే మందును పిచికారి చేయడం వల్ల 13 ఎకరాల పత్తి చేను మొత్తం ధ్వంసం కావడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పులిగిల్ల గ్రామానికి చెందిన బుగ్గ శ్రీశైలం పైళ్ల తరుణ్ రెడ్డి పైళ్ల విష్ణువర్ధన్ రెడ్డి ల 22 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, తాను 9 ఎకరాలు వ్యవసాయం చేస్తూ మిగతా 13 ఎకరాల భూమిని మంద బిక్షపతి కి 3 ఎకరాలు , వేముల మధు కి 7 ఎకరాలు, బుగ్గ మల్లయ్యకి మూడు ఎకరాలు ఉప కౌలుకి ఇవ్వడం జరిగింది. ముగ్గురు కలిసి కలిసి 13 ఎకరాల భూమిలో పత్తి పంట వేయడం జరిగింది. 20వ తేదీన రోజున రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి గడ్డిని చంపే మందును డ్రోన్ సహాయంతో పిచికారి చేయడంతో పంట మొత్తం ధ్వంసం అయింది. ఇట్టి పని చేసిన వ్యక్తి పైళ్ళ పురుషోత్తం రెడ్డి పై అనుమానం కలగని బాధితులు తెలిపారు.భూమిని కౌలుకు ఇచ్చిన పైళ్ల తరుణ్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలకు భూ తగాదాలు ఉన్నాయని వారు తెలియజేశారు. కావున ఇట్టి విషయంపై న్యాయ విచారణ చేపట్టి తమకు న్యాయం చేకూర్చగలరని బాధితులు వాపోయారు. బాధితుల ఫిర్యాదుమేరకు మేరకు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయడం పట్ల హర్షం

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపిన
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేమోని ప్రభాకర్ ముదిరాజ్

శుభ తెలంగాణ :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాన్ సాన్ పల్లి గ్రామంలో అర్హులైన పేద ప్రజలకు పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడం పట్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేమోని ప్రభాకర్ ముదిరాజ్ వర్షం వ్యక్తం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయడం జరిగిందని ప్రభాకర్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక బిజెపి పార్టీ నాయకులు మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన



ఆరోపించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని అర్హులైన పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ప్రభాకర్ ముదిరాజ్ అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మంత్రికి అండగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వాన్ని మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభాకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# వడ్డేకొత్తపల్లి శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి,



శుభ తెలంగాణ :మండలంలోని వడ్డకొత్తపల్లి గ్రామంలో శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి హాజరై గణపతి యొక్క తీర్థప్రసాదాలను భక్తులకు వడ్డించారు, ఈ సందర్భంగా చైర్మన్ రామ్మూర్తి మరియు యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని, అందులో భాగంగానే అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం ఎంతో శుభదాయకమని, ఆ దేవుడు భక్తులందరికీ అష్టైశ్వర్యాలు కలగజేయాలని కోరుకున్నారు, ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు యూత్ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, నాయకులు బారాజు ఉపేందర్, పాక అనిల్ కుమార్, ఎర్ర గౌర్ల రమేష్, వెల్మ బీరన్న, సింగిటపు రమేష్, స్వర్గం రమేష్, వెల్మ అఖిల్, ప్రశాంత్, మేకల రాము, లక్ష్మణ్, కుమ్మరి వంశీ, తుర్క ప్రశాంత్, సందీప్, రిషికేష్, శోభన్ బాబు, రామ్ చరణ్, పద్మశాలి బజార్ మహిళా సభ్యులు అహల్య, అరుణ, జ్యోతి, అనూష, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజలు...

- భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...





శుభ తెలంగాణ :జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తా మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.గణపయ్య ఆశీస్సులు గ్రామస్తులపై ఉండాలని కోరుకున్నారు.

# మల్కారం గణేశుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం

- ముత్తు మారియమన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఫారుక్



శుభ తెలంగాణ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ మల్కారం పరిధిలో ముత్తు మారియమన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం. కులాలకు అతీతంగా హిందూ ముస్లిమ్స్ అందరూ కలిసి చేసుకునే పండుగ వినాయక చవితి అని, ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రతి సంవత్సరం హిందూ ముస్లిం తేడా లేకుండా అందరం కలిసి ఎంతో ఘనంగా వినాయక చవితి జరుపుకుంటామని, ప్రతి ఏటా ముత్తు మరియమన్ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని, గణేశుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి రమేష్ , పి జగన్నాథ్, పి శ్రీనివాస్,ఎండీ అబ్బు, ఎండీ. ఫైజల్ ,డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి !!!



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం అవుతాపురం, ఉప్పరగూడెం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ లోకి వెళ్లారు, వారిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో వారంతా బి ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి ఇతర పార్టీల నుండి భారీగా బి ఆర్ ఎస్ లోకి చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, మంత్రి దయాకర్ రావు నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై తాము పార్టీ లో చేరమన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి కల్పనరాజు యాదవ్, కోట సురేష్, దుంపల వేణు, శరీఫోద్దీన్, జిలకర సైదులు, వెంకటరమణ, బ్రహ్మయ్య, దేవేందర్, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, సాంబరాజు, సతీష్ ముదిరాజ్, అశోక్ కుమార్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పేదలకు పనికిరాని గృహలక్ష్మి పథకం



**శుభ తెలంగాణ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలి పోయిన మహ్మద్ జాఫర్ ,దాసరమోని అంజయ్య ఇండ్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్, మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ ప్రజలు మోసం చేయడానికి గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు కట్టు కోలేని నిరుపేద.అర్హులైన కుటుంబలకు ఇల్లు నిర్మాణం కోసం గృహ లక్ష్మి పథకం ద్వారా 3లక్షలు మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. అధికారులే పేదల ఇంటి వద్దకే వచ్చి అర్హులైన వారిని గుర్తించి లబ్ది దారులను ఎంపిక చేసి గృహ లక్ష్మి ఇల్లు మంజూరు చేస్తారు. అని గొప్పలు చెప్పిన సీఎం పార్టీ నాయకుల ద్వారా లబ్ది దారులను ఎంపిక చేయించడం సిగ్గు చేటు అన్నారు.కానీ అరుట్ల గ్రామంలో మహమ్మద్ జాఫర్ ఇల్లు పూర్తిగా కూలి పోయి అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. దాసరమోని అంజయ్య ఇల్లు పూర్తిగా కూలి పోవటంతో ప్లాస్టిక్ కవర్ తో పూరి గుడిసె వేసుకొని నివాసం ఉంటున్నాడు.వీళ్ళు ఇద్దరు గృహ లక్ష్మి ఇల్లు కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు.కానీ వీరిద్దరికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు రాలేదు.అదే వైఎస్సార్ పాలన దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారు అన్నారు. కెసిఆర్ పాలల్లో బిఆర్ఎస్ నాయకులకు వాళ్ళు చెప్పిన వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు వస్తున్నాయని ఆరోపించారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**శుభ తెలంగాణ :**యాచారం మండలం మాల్ గ్రామ పరిధిలోని ఈదమ్మ దేవాలయ ప్రాంగణం లో గణేష్ ఉత్సవాలను గత 25 సంవత్సరాల నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలను కనుల పండుగగా జరుపుకుంటూ భారీ వినాయక విగ్రహాని ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందజేస్తున్నారు.రాత్రి వేళల్లో భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.శనివారం రోజు దేరంగుల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి మహిళలు,యువకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఈదమ్మ దేవాలయం కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి మాకు సహకరించిన అదేవిధంగా మాకు చందల ద్వారా గాని వస్తువుల ద్వారా గాని మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదల వరం

## చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉంటుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.యాచారం మండలం నక్కకర్త మేడిపల్లి గ్రామానికి చెందిన యాదయ్య 60,000 రూపాయలు, నరసమ్మ 32,000 రూపాయలు లబ్దిదారులకు సీఎం నిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మండల నాయకులతో కలిసి చెక్కును అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి నిర్వహించారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్, సర్పంచ్ శ్రీనివాస్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ,ప్రధాన కార్యదర్శి ప్రాచ్య భాష, పార్టీ నాయకులు తుడితరులు పాల్గొన్నారు.



# భక్తులు శాంతియుతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**శుభ తెలంగాణ :**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, నాగుల గుంట పక్కన ఉన్న శివాలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమలలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు శాంతియుతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,



కామిశేట్టి భాస్కర్, నాంపల్లి శ్రీనివాస్, కామిశెట్టి చంద్రశేఖర్, సోమారపు సత్తయ్య, కటకం ప్రశాంత్, నాంపల్లి రమేష్, జొర్రిగల వెంకటేష్ సరిత, సంధగల్ల మల్లేష్, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక కేంద్రం కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం చౌటుప్పల్ పరిపాలక కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, సాయంత్రం గవర్నమెంట్ హై స్కూల్ తంగడపల్లి చౌటుప్పల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం వాటి వల్ల ఉపయోగాలు వాటిని సక్రమంగా స్వచ్ఛ ఆటోలకు అందజేయడం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిచే చెత్తను బహిరంగంగా పడవేయకుండా మున్సిపల్ ఆటోలకు అందిస్తామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ, మైనారిటీ సవరణ లేకుండా మహిళా బిల్లును యధాతధంగా తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరం.-పి ఓ డబ్ల్యు



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...చట్ట సభలలో మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు 27 ఏళ్ల తర్వాత, ఇంత పోరాటం అనంతరం ఓబీసీ, మైనారిటీ సవరణ లేకుండానే యధాతథంగా చట్టంగా తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరం అని ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. శనివారం బయ్యారంలో గ్రామ పి ఓ డబ్ల్యు ముఖ్యులతో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఇన్నేళ్ళు ప్రధానంగా బిల్లుకి అడ్డుపెట్టిన అంశాలను దానికి కావాల్సిన కుల జన గణనను పక్కకు పెట్టి, పితృస్వామ్య, కుల దురహంకారంతో 27 ఏళ్లుగా తొక్కిపెట్టిన మహిళా బిల్లుకి మోక్షం కలిగించినట్లుగా చెప్పుకోవడం వెనుక ఉన్న కపట, అవకాశవాద రాజకీయాలను అర్థం చేసుకొని తిప్పికొట్టాలని ఆమె అన్నారు. బిల్లులో (ఇప్పడికే అమలవుతున్న %బాజ ,ాు% రిజర్వేషన్లు తప్ప) బహుజన, మైనారిటీ కులాల్లోని మహిళల ప్రాతినిధ్యం లేదు. సబ్బండ వర్ణాల,మైనారిటీ వర్గాల మహిళల ప్రాతినిధ్యం లేకుండా ఉన్నట్లయితే, ఆధిపత్య కులాల, సంపన్న వర్గాల మహిళలు తప్ప శ్రామిక వర్గాల మహిళలు, సామాజిక అణచివేతకు గురవుతున్న మహిళలు చట్ట సభలకు ఎన్నిక కాలేరని ఆమె అన్నారు. ఇప్పటికే, వారసత్వ, కులతత్వ, ఆధిపత్య రాజకీయాలకు మాత్రమే మహిళలను పరిమితం చేస్తున్న రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో ... స్వతంత్రంగా మహిళలు ఆయా వర్గాలకు, మహిళా లోకానికి ప్రతినిధులుగా చట్టసభల్లో అడుగుపెట్టలేరని అన్నారు. ఆయా రంగాలలోని మహిళా సమస్యలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే హింస, వివక్ష, సామాజిక అణచివేత తదితర అంశాలు చర్చించడానికి, తగిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి అన్ని వర్గాల మహిళలకు చట్టసభల్లో సమ భాగస్వామ్యం కల్పించాలని, అన్ని రంగాల్లో సమ భాగస్వామ్యం మహిళల హక్కుగా గుర్తించాలని, అది మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తి అవుతుందని ఆమె అన్నారు.ఈసమావేశంలో మహిళా సంఘం నేతలు వంగ దుర్గమ్మ, రామగిరి కుమారి రచ్చ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలను ప్రభుత్వం తీర్చాలి

రజక సేవా సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :**రజకులకు ఉన్న సమస్యలు అంతా ఇంతా రజక వృత్తి అంటేనే కత్తి మీద సాము లాంటిది. ఈ సందర్భంగా పత్రిక విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా రజక సేవా సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ రజకులు దరఖాస్తు చేసుకున్నటువంటి బీసీ బందులో ప్రతి ఒక్కరికి ఒకరికి లక్ష రూపాయలు ప్రకటించిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఈ ఎన్నికల లోపే మీ సేవలో అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో రజకులలో వెనుకబడినటువంటి వారికి. ఇండ్లు లేనటువంటి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పార్టీ గాని ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి పార్టీలు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా రజకులకు ప్రకటించకపోవడం సిగ్గుచేటు అని ఎలక్షన్ టైం లో మాత్రం వారి గెలుపు కోసం రజకుల ఓట్లు గుర్తొస్తాయని వారికి ఏదో లబ్దికోసం ఇస్తున్నట్టు ప్రకటన గొప్పగా చెప్పి ఓట్లు వేయించుకుంటారని పేర్కొన్నారు. నామమాత్రంగా ఒక ఊరిలో ఒకరికి ఇచ్చి మరొకరికి ఇవ్వకుండా ఈ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి కావున ప్రతి ఒక్కరికి లబ్ధిదారునికి లక్ష రూపాయలు త్వరగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా రజకులు బట్టలు ఐరన్ బాక్స్ తో ఇస్త్రీ చేసే సమయంలో విద్యుత్ ఘాతానికి గురైతే అయిదు లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గణేష్ లడ్డూ చోరీకి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..

- ఇద్దరు మైనర్ బాలురు..
- వనస్థలిపురం ఇన్స్పెక్టర్ డి. జలంధర్ రెడ్డి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మన్సూరాబాద్ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో గణేష్ లడ్డు దొంగతనానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు వనస్థలిపురం ఇన్స్పెక్టర్ డి జలంధర్ రెడ్డి తెలిపారు. గొడ్డేటి అజయ్(19) తండ్రి యాదగిరి,బొడ్డుపల్లి మహేష్(19) తండ్రి శ్రీను ఇద్దరు వ్యక్తులు మైనర్ బాలురు అని వెల్లడించారు. మన్సూరాబాద్ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అర్ధరాత్రి రెండు గంటలకు సమయంలో నలుగురు వ్యక్తులు ఒక యాక్టివా వాహనంపై వచ్చు లడ్డు దొంగిలించడానికి ప్రయత్నించారు అదే సమయంలో అక్కడ కాపలాగా ఉన్న వ్యక్తి (చందు) మెలకువగా ఉండి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పరారయ్యారు. అ ఇద్దరు వ్యక్తులను సప్తగిరి కాలనీలో పోలీసు వారు అరెస్టు చేసి పలు సెక్షన్లు నమోదు చేసినట్లు తెలిపారు.ముఖ్య గమనిక: గణేష్ ఉత్సవ కమిటీ నిరోహాకులకు తెలియజేయునది రాత్రి సమయంలో కచ్చితంగా ఇద్దరు వ్యక్తులు మండపంలో కాపలాగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహృదయ భావంతో గణేష్ పండగ జరుపుకోవాలని వనస్థలిపురం ఇన్స్పెక్టర్ డి జలంధర్ రెడ్డి సూచించారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com